TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 49 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.12.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## వ్యవసాయ రంగంలో ఇరుదేశాల సంబంధాలు బలోపేతం కావాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: వ్యవసాయ రంగంలో ఇరుదేశాల సంబంధాలు మెరుగుపరిచే వేదిక ఈ ఇండియా ఆఫ్రికా సీడ్ సమ్మిట్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. హరిత విప్లవం ద్వారా భారత దేశం ఆహార స్వయం సమృద్ధి సాధించిందని గుర్తు చేశారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన ఆసియా, ఆఫ్రికా ఖండాలను కలపే వారధిగా ఈ సమ్మిట్ చరిత్రలో నిలవబోతున్నదని అభిప్రాయపడ్డారు. ఇండియా, ఆఫ్రికా దేశాలకు వ్యవసాయ రంగమే ప్రధాన ఆదాయ వనరని తెలిపారు. అధిక దిగుబడినిచ్చే నాణ్యతమైన విత్తనాలను అభివృద్ధి చేసేందుకు ఇరు దేశాలు కలిసి పని చేయాలని సూచించారు. గురువారం హైదారాబాద్‌లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ (ఐసీఎఫ్ఏ), ఆఫ్రికన్ సీడ్ ట్రేడ్ అసోసియేషన్ (ఏఎఫ్ఎస్‌టీఏ), ఇతర భాగస్వామ్య సంస్థలు మూడు రోజులపాటు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇండో-అఫ్రికన్ సీడ్ సమ్మిట్-2025లో ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఈ సమ్మిట్‌లో కేవలం వాణిజ్యపరమైన అంశాలపై చర్చించడమేకాకుండా సీడ్ డిప్లొమసీ ద్వారా విశ్వాసాన్ని పెంపొందించడం, శాస్త్ర పరిజ్ఞానాన్ని పంచుకోవడం, వ్యవసాయరంగంలో సుస్థిరతను సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతుల కోసం భవిష్యత్తులో పరస్పరం కలిసి పని చేయాలని కోరారు. అందుకు ఈ సమ్మిట్ ఒక వారధిగా నిలవాలని సూచించారు. భారతదేశం ఆహార స్వయం సమృద్ధి సాధించడానికి నాణ్యమైన విత్తనమే కారణమని తెలిపారు. నాణ్యమైన విత్తనం లేకపోతే అధిక దిగుబడి రాదని చెప్పారు. అలాగే రైతు ప్రగతి సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఆఫ్రికా ఖండంలో మొక్కజొన్న, జొన్న, సజ్జ వంటి పంటలు సాగవుతున్నప్పటికీ అందులో కొంత ధాన్యాన్ని శుద్ధి చేసి విత్తనంగా ఉపయోగిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియ ఉత్పాదకతను తగ్గిస్తుందని వివరించారు. ఆఫ్రికా దేశాల్లో సస్యశ్యామలమైన నేలలు, అనుకూల వాతావరణం ఉన్నప్పటికి రైతులకు సరైన సమయంలో సరైన విత్తనం అందడం లేదని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర విత్తన ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏ విధంగా ఉన్నదో ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశపు సీడ్ హబ్‌గా మారిందని తెలిపారు.




తెలంగాణ నుంచి 60శాతం విత్తనం దేశంలోని అన్ని రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ప్రపంచంలోని 20 దేశాలకు విత్తనాన్ని ఎగుమతి చేస్తున్నామని వెల్లడించారు. ఆధునిక పరిశోధన, ప్రాసెసింగ్, నిల్వసదుపా యాలతోపాటు కఠినమైన నాణ్యతా ప్రమాణాలను పాటించడం వల్ల తెలంగాణ విత్తనాలకు గ్లోబల్ గుర్తింపు లభించిందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పంట పెట్టుబడి సాయం (రైతు భరోసా) పథకానికి సంబంధించిన ప్రాధాన్యతను వివరించారు. రైతుల ఖాతాలో నేరుగా సబ్సిడీ జమ చేయడం ద్వారా, రైతు తనకు నచ్చిన నాణ్యమైన విత్తనాన్ని కొనుగోలు చేసుకునే అవకాశాన్ని ఉందని తెలిపారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరిగి, రైతును శక్తివంతంగా మార్చేందుకు దోహదం చేస్తుంద న్నారు. ఆఫ్రికా దేశాలు కూడా ఇలాంటి విధానాన్ని పరిగణనలోకి తీసుకుంటే, నాణ్యమైన విత్తనాల వినియోగం పెరిగి ఉత్పాదకత, ఆహార భద్రత గణనీయంగా మెరుగుపడుతుందని ఆయన సూచించారు. ఆఫ్రికా విత్తన మార్కెట్ విలువ దాదాపు యూఎస్‌డీ 3.99 బిలియన్‌గా ఉందని చెప్పారు. భారత్-ఆఫ్రికా భాగస్వామ్యం ద్వారా రైతులు, పరిశోధకులు, విత్తన సంస్థలు ప్రయోజనం పొందవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి ప్రభుత్వ, ప్రయివేటు రంగ నిపుణులు పాల్గొన్నారు.

## కులగణనలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఈ నెల15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, శాసనసభ్యులు మదన్‌మోహన్ రావు తదితరులతో కలిసి ఆయన సమీక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను బీసీల కోసం తీసు కొస్తుంటే కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఈ సందర్భంగా తెలిపారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సాధించామని వివరించారు. కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందనీ, ఈ సభను విజయవంతం చేయటానికి చర్చించామని తెలిపారు.

## కొత్తగా జిన్నారం - ఇంద్రేశం మున్సిపాల్టీలు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణలో కొత్తగా జిన్నారం, ఇంద్రేశం మున్సిపాల్టీలు ఏర్పడనున్నాయి. అదే సమయంలో ఇస్నాపూర్ మున్సిపాల్టీ మరింత విస్తరించనున్నది. నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాల్టీ పరిధిలోని ఇబ్రహీంపేట నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కానున్నది. దీనికి సంబంధించిన తెలంగాణ పంచాయతీరాజ్ (రెండో సవరణ) చట్టం-2025 బిల్లు శాసనమండలి, శాసనసభలో ఆమోదం పొంది గవర్నర్ వద్దకు చేరిన విషయం విదితమే. తాజాగా గవర్నర్‌కు దానికి ఆమోదం తెలిపారు. దీనికి సంబంధించిన గెజిట్ విడుదలైంది. దీంతో తెలంగాణ పంచాయతీరాజ్(రెండో సవరణ)చట్టం-2025 బిల్లు చట్ట రూపం దాల్చింది. అయితే, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సడలింపునకు ఉద్దేశించిన తెలంగాణ పంచాయతీ రాజ్ (మూడో సవరణ) చట్టం-2025 బిల్లు ఇంకా గవర్నర్ ఆమోదం పొందలేదు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం పంచాయతీలో ఆరు గ్రామాలు విలీనమై మున్సిపాల్టీగా మారనున్నది. ఆ మున్సిపాల్టీలో ఇంద్రేశం, బచ్చుగూడెం, రామేశ్వరం బండ, చిన్నకంజర్ల, ఐనోలు, పెద్ద కంజర్ల ఉండనున్నాయి. మొత్తం 18 వార్డులతో మున్సిపాల్టీ ఏర్పాటు కానున్నది. సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం కూడా 20 వార్డులతో మున్సిపాల్టీగా మారనున్నది. అందులో 10 గ్రామాలు (జిన్నారం, కొడకంచి, జంగంపేట, మంగంపేట, ఊట్ల, శివానగర్, సోలక్‌పల్లి, నల్తూర్, రాళ్లకట్వ,




అమ్డూరు) ఉండనున్నాయి. మెదక్ జిల్లా ఇస్నాపూర్ మున్సిపాల్టీలో రుద్రారం, లక్డారం గ్రామపంచాయతీలు విలీనం కానున్నాయి. దీంతో ఆ మున్సిపాల్టీ మరింత విస్తరించనున్నది. నల్లగొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటి పరిధిలోని ఇబ్రహీంపేటను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు.

## ఖైదీలను సన్మార్గంలో నడిపించాలి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నేరస్థులను సన్మార్గులుగా మార్చినప్పుడే జైళ్ల అధికారులు విజయం సాధించినట్టవుతుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ పోలీసు అకాడమీలో గత మూడ్రోజులుగా సాగుతున్న అఖిల భారత జైళ్ల శాఖాధికారుల డ్యూటీ మీట్ ముగింపు ఉత్సవానికి బండి సంజయ్ గురువారం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిస్థితుల ప్రభావంతో పాటు ఇతర కారణాలతో నేరస్థులుగా మారినవారిని ఓపిక, వృత్తి నైపుణ్యంతో దేశవ్యాప్తంగా జైళ్ల అధికారులు వారిలో పరివర్తన తీసుకురావటానికి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. రాష్ట్ర జైళ్ల శాఖ ఈ డ్యూటీ మీట్‌ను ఘనంగా నిర్వహించి జాతీయస్థాయిలో మంచి పేరును సంపాదించుకున్నదని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా 1330 కారాగారాలుండగా అందులో 141 కేంద్ర కారాగారాలు, 34 మహిళా కేంద్ర కారాగారాలు ఉన్నాయనీ, వీటిలో 5.34 లక్షల మంది ఖైదీలు ఉన్నారని చెప్పారు. జైళ్లకు వచ్చిన నేరస్థుల్లో పరివర్తన తీసుకొస్తున్న అధికారులు.. జాతీయస్థాయిలో శాంతి భద్రతలను పరిరక్షించటంలో వారు కూడా పాలు పంచుకుంటున్నారని బండి సంజయ్ అన్నారు. జైళ్లలో అవసరమైన సంస్కరణలు తీసుకొచ్చి చక్కటి కరెక్షనల్ సర్వీసును అమలయ్యేలా కేంద్ర హోం శాఖ తగిన ప్రణాళికలు రూపొందించి, అమలు చేస్తున్నదని చెప్పారు. డ్యూటీమీట్‌లో పాల్గొన్న దేశవ్యాప్త జైలు అధికారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. జైళ్లలో సాగుతున్న ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయటానికి అవసరమైన చర్యలను కేంద్ర హోం శాఖ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జైళ్ల ఆధునీకరణకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. అఖిల భారత డ్యూటీ మీట్‌ను ఘనంగా నిర్వహించినందుకు రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రాను ఆయన అభినందించారు. జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా మాట్లాడుతూ.. మూడ్రోజులపాటు సాగిన డ్యూటీ మీట్‌లో రాష్ట్ర జైళ్లశాఖ అధికారులు 21 బంగారు పతకాలతో పాటు మొత్తం 28 పతకాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని అభినందించారు. వరంగల్‌లో నిర్వహిస్తున్న ఆధునిక కేంద్ర కారాగారానికి కేంద్ర హోం శాఖ తగిన సహాయం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే నల్గొండ, వరంగల్‌తో పాటు ఐదు జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న ఆధునిక డీఅడిక్షన్ సెంటర్లకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చిన జైళ్ల శాఖాధికారులు పోలీసు డ్యూటీ మీట్ ఘనంగా ముగియడానికి తగిన సహకారాన్ని అందించారని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం తగిన ప్రోత్సాహాన్ని అందజేసిందని ఆమె ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకముందు డ్యూటీ మీట్‌లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది నిర్వహించిన ముగింపు కవాతు, ఇతర విన్యాసాలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. అనంతరం డ్యూటీమీట్‌లో నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచినవారికి బండి సంజయ్, శ్రీనివాస్‌రెడ్డిలు ట్రోఫీలు, పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా కురుస్తున్న వర్షంలోనే విజేతలు బహుమతులను అందుకున్నారు. చివరలో బండి సంజయ్ డ్యూటీ మీట్ ముగిసినట్టుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్తవిధానం.. నిమిషంలోనే కుల ధ్రువీకరణ

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణలో కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసింది. గంటల తరబడి వేచి చూసే అవసరం లేకుండా, మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న నిమిషంలోనే సర్టిఫికెట్ జారీ చేసే సరికొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ విధానం ద్వారా ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. గత 15 రోజులుగా ఈ నూతన విధానం రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉందని, ఇప్పటికే 17,500 మందికి పైగా లబ్ధిదారులు తక్షణమే తమ కుల ధ్రువపత్రాలను అందుకున్నారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ విధానం వల్ల ఏటా సుమారు 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన అంచనా వేశారు. ఇకపై బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు కొత్త సర్టిఫికెట్ కోసం




ప్రతిసారీ అధికారుల ఆమోదం కోసం వేచి చూడాల్సిన పనిలేదు. గతంలో తీసుకున్న సర్టిఫికెట్ నంబర్ తెలిస్తే, దాని ఆధారంగా వెంటనే కొత్త పత్రాన్ని పొందవచ్చు. ఒకవేళ పాత నంబర్ అందుబాటులో లేకపోయినా, జిల్లా, మండలం, గ్రామం, పేరు వంటి వివరాలతో శోధించి సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించారు. అయితే, పేరు, ఇంటిపేరు వంటి మార్పులు అవసరమైతే మాత్రం జిల్లా అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. హిందూ ఎస్సీ వర్గం నుంచి క్రైస్తవ మతంలోకి మారి బీసీ-సీ సర్టిఫికెట్ పొందాలనుకునే వారికి మాత్రం పాత ఆమోద ప్రక్రియే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## హైదరాబాద్ శివారులో భారీ వర్షం

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లో ఉదయం నుంచి మేఘలతో బరువెక్కిన వాతావరణం.. సాయంత్రం నగరంలో ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తోంది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రహదారులన్నీ కూడా వరద నీటితో చెరువులను తలపించాయి. అదేవిధంగా నగర శివార్లలోని హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. రామోజీ ఫిల్మ్ సిటీ ఏరియాలో ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురిసింది. ఇక ఎల్‌బీనగర్, భాగ్యలత, వనస్థలిపురం ఏరియాల్లోనూ వాన దంచికొట్టింది. ఈ భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో హైదరాబాద్ - విజయవాడ హైవేపై మోకాళ్ల లోతు వర్షపు నీరు నిలిచిపోయింది. ఈ క్రమంలో వాహనాలు నెమ్మెదిగా కదులుతున్నాయి. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు.

## మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఇటీవలే జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. గుజరాత్ గవర్నర్ మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. భారత 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ఆయనకు 452 ఓట్లు రాగా, విపక్షానికి చెందిన ఆయన ప్రత్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 152 ఓట్ల తేడాతో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఈ నేపథ్యల శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో రాధాకృష్ణన్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

# ఆదిలాబాద్... భారీ వర్షంతో కూలిన కలెక్టరేట్ పైకప్పు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లాలోసాయంత్రం కురిసిన భారీ వర్షాలతో కలెక్టర్ కార్యాలయంలోని స్లాబ్ కూలిపోయింది. ట్రెజరీ కార్యాలయం సమీపంలో గల స్లాబ్ కూలడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పోలీసులకు తృటిలో ప్రమాదం తప్పింది. జిల్లా పర్యటనలో ఉన్న జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో సమావేశం నిర్వహించే కొద్దిసేపటి ముందు ఈ ఘటన చోటుచేసుకుంది

# ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతి వనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



ఇంద్రవెల్లి స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి భూమి కోసం విముక్తి కోసం దోపడికి వ్యతిరేకంగా తిరగబడి అసువులు బాసిన అమరవీరుల స్మారకార్ధం ఇంద్రవెల్లిలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్నది ఇక్కడి గిరిజనుల చిరకాల స్వప్నమని, ఎట్టకేలకు ఆ కల నెరవేరిందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సీఎంగా అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని స్మృతి వనంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, . అవసరమైన నిధులను కూడా వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. కోటి రూపాయలతో స్మృతి వనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ స్మృతి వనం వద్ద ఏటా ఆదివాసి అమరులకు స్వేచ్ఛా వాతావరణంలో నివాళులు అర్పించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని చెప్పారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ,సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ – ఉట్నూర్, ఆద్వర్యం లో ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ? 10 లక్షల విలువగల ట్రైకార్ యూనిట్ల పంపిణీ చేశారు.

# ప్రభుత్వాలైన ప్రజల సంక్షేమం కోసమే పని చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.



కలెక్టర్ భవనాన్ని పరిశీలిస్తున్న అదిలాబాద్ ఎంపీ జి నగేష్ శాసనసభ్యులు పాయల్ శంకర్



చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రభుత్వాలైన ప్రజల సంక్షేమం కోసమే పని చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనలో ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారులి ఈ సందర్భంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బోరజ్ మండలంలోని పిప్పర్ వాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభించారు.

కూలిన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే

ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం కూలిపోవడంతో కూలిన భవనాన్ని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరిశీలించారు. పై కప్పు కూలిన విషయాన్ని తెలుసుకున్న ఎంపీ, ఎమ్మెల్యే లు గురువారం రాత్రి కార్యాలయానికి వెళ్లి కూలిన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నమూనా భవనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



రిబ్బన కట్ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బోథ్ లో మండల రిసోర్స్ సెంటర్ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలను పరిశీలించారు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి మండలానికి ఒక మోడల్ హౌస్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ దండె విఠల్ తదితరులు పాల్గొన్నారు TGSW రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కళాశాల (బాలికల) లో 4 కోట్ల 15 లక్షలతో నిర్మించిన డార్మెటరీ ని నిషేధం – ఎక్సైజ్ పర్యాటకం / సంస్కృతి ,పురావస్తు శాస్త్ర ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని తెలిపారు. అంతకుముందు విద్యార్థులతో మాట్లాడిస్తు పాఠశాలలో మౌళిక వసతుల తో పాటు మెనూ ప్రకారం భోజనం, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు చూపిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పరిచయ గార్డెన్ లో pvtg లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్ల మంజూరు పత్రాలను, మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ, నూతన రేషన్ కార్డులు పంపిణీ, చేసిన మంత్రి మంత్రి మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగిన ఇందిరమ్మ ఇళ్లకు సంబందించి డబ్బులు అడిగితే 9848014089 ఈ నెంబర్ కు మేసేజ్ చేయాలనీ , ఆయా శాఖలలో వచ్చిన దరఖాస్తులు ఏ అధికారి దగ్గర పెండింగ్ ఉంచకుండా వారం, పక్షం రోజుల్లో పరిష్కరించాలని, అన్నారు.. ప్రజాపాలన లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తరతరాలు తాతాముత్తాతల నుండి పూరి గుడిసెల్లో ఉన్న ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యం తో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. బోథ్ నియోజక వర్గంలో పేదవారి కలలను సాకారం చేసేందుకు 5 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, ఒక్కొక్క ఇళ్లు 5 లక్షలతో నిర్మించడం జరుగుతుందని, ఒక్క బోథ్ నియోజక వర్గానికి 250 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోలేని వారికి మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి కట్టించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. బోథ్ నియోజక వర్గంలో కొత్త రేషన్ కార్డులు 13 వేల మంది రేషన్ కార్డులలో 10, 280 రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, అలాగే కళ్యాణ లక్ష్మీ , శాధుముభారక్ చెక్కుల విషయం లో జాప్యం లేకుండా పంచాయితీ శాఖ ద్వారా సమావేశాలు నిర్వహించి , మీ సేవలో దరఖాస్తులు చేసుకొనేల చర్యలు చేపట్టి 15 రోజుల్లో చెక్కులు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో 60,534 మహిళా సంఘాలు ఉన్నాయని వడ్డీ లేని రుణాలు 4 కోట్ల 30 లక్షలు ఇవ్వడం, 159 సంఘాల ద్వారా 1 కోటి 30 లక్షలు ఇందిరమ్మ ఇల్ల రుణాలు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.

మహిళలను కోటీశ్వరులు చేసేందుకు ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్ల మంజూరు పత్రాలు pvtg లబ్ధిదారులకు అందజేశారు. మహిళా వికాస జిల్లా సమైక్య సంఘాల కు 41,91,96,267 చెక్కును అందజేశారు . ఈ కార్యక్రమంలో mlc దండే విఠల్, శాసన సభ్యులు అనిల్ జాదవ్, , ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖులకు పాలాజ్ కర్ర వినాయకుడి లడ్డు ప్రసాదం......


## భక్తితో శ్రద్ధలతో అందజేసిన డాక్టర్ సపా పండరి....
## లడ్డు ప్రసాదాన్ని అందజేసిన సఫా పండరిని సన్మానించిన ప్రముఖులు.....



బైంసా సబ్ కలెక్టర్, కు పాలజ్ కర్ర వినాయకుని ప్రసాదం అందజేస్తున్న డాక్టర్ సపా పండరి, అతని కుమారుడు,



బైంసా రూరల్ సిఐ నైలు కు పాలజ్ కర్ర వినాయకుని లడ్డు ప్రసాదం అందజేత



ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, కు పాలజ్ లడ్డు ప్రసాదాన్ని అందిస్తున్న డాక్టర్ సాప పండరి. అబ్బాయి సాప సాయి విఘ్నేష్, నాయకులు శంకర్ చంద్రే పలువురు పాల్గొన్నారు



హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పెండేపు కాశీనాథ్, ప్రధాన కార్యదర్శి తాలోడ్ శ్రీనివాస్, కు, మహేందర్ కు లడ్డు ప్రసాదము అందజేసిన దృశ్యం

నిర్మల్ జిల్లా బైంసా సెప్టెంబర్ 11 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలో గురువారం డాక్టర్ సపా పండరి, పాలాజ్ కర్ర వినాయకుడి లడ్డు మహా ప్రసాదం వేలం పాటలో ఒక్క లక్ష రెండు వేలకు పొద్ది తన సొంత గ్రామమైన కుబీర్ గ్రామంలో ప్రతి ఇంటికి లడ్డు ప్రసాదాన్ని అందజేసి తన గ్రామం పై తనకున్న మమకారాన్ని చాటి చెప్పడం జరిగింది గ్రామస్తుల సుఖ సంతోషాలు కోరుకునే మంచి వ్యక్తిగా గ్రామస్తుల ప్రశంశాలు పొందుతూ వారికి కష్టన సుఖాల్లో ముందుంటు శభాష్ అనిపించుకుంటున్నారు గురువారం . బైంసా పట్టణ కేంద్రంలో పలువురు ప్రముఖులకు లడ్డు ప్రసాదాన్ని డిప్యూటీ కలెక్టర్ అజ్మీర సాంకేత్ కుమార్, కు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్,కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజీరావు పటేల్,కు బైంసా రూరల్ సీఐ నైలు, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పెండెపు కాశీనాథ్, ప్రధాన కార్యదర్శి తాలోడ్ శ్రీనివాస్, బైంసా పట్టణంలోని పలు వాణిజ్య వ్యాపార విద్యాసంస్థల లలో లడ్డు ప్రసాదం అందించగా పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు

# ఆది కర్మయోగి అభియాన్...... బూరుగుపల్లి తండా. లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీవో....

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 11 అమృత్ తెలంగాణ బూరుగుపల్లి తండాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలత, మాట్లాడుతూ కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఒక జాతీయ కార్యక్రమం, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఉద్దేశించబడింది. లక్షలాది మంది “ఆది కర్మయోగులు” (గిరిజన కార్యకర్తలు)గా శిక్షణ పొందారు, గ్రామ స్థాయిలో పాలనను మెరుగుపరచడానికి సేవా పంపిణీని వేగవంతం చేయడానికి పనిచేస్తారు. ఇది గిరిజన సంఘాల సాధికారత, వికేంద్రీకృత నాయకత్వం సమగ్ర పాలనను నిర్మించడం లక్ష్యంగా చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి శివకుమార్, అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు




ఆది కర్మయోగి అభియాన్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మండల అధికారులు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

తొగుట:అమృత్ తెలంగాణ: సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తొగుట సిఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్ రావు అన్నారు. గురు వారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, డ్రగ్, తదితర అంశాల గురిం చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..సీపీ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూ ల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరి చిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబ డితే వెంటనే పోలీసులకు సమాచారం అందించా లని చెప్పారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి వివరించారు. సైబర్ నేరాల, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి వివరించారు. 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు, మహిళలు గృహహింసకు వరకట్నం, శారీ రకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి చెప్పారు. స్నేహిత మహిళా సెంటర్లో నిర్వ హించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థు లు యొక్క గోల్, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవ ర్తించాలని అంశాల పై అవగాహనా కల్పించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యా ర్థినిలకు వివరించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అవ హేలనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షిటీమ్ వాట్స ప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్ 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి.....



పాత్రికేయుడు రామారావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు

నిర్మల్ జిల్లా ముధోల్ సెప్టెంబర్ 11 అమృత్ తెలంగాణ ముధోల్ మండల సీనియర్ పాత్రికేయులు రామారావు, తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జీ.విఠల్ రెడ్డి, గురువారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఆయన వెంట ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్ హైమద్, మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్,మాజీ జడ్పిటిసిలు సురేందర్ రెడ్డి,జుట్టు అశోక్, రాజన్న, డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, గన్నోర మాజీ సర్పంచ్ కిష్టయ్య నాయకులు నగేష్ పటేల్, ముత్యం,భోజేందర్ మరియు తదితరులు ఉన్నారు

## మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి బాసర అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదు.

### విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు......



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా బైంసా సెప్టెంబర్ 11 అమృత్ తెలంగాణ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ ఏ మొహం పెట్టుకొని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నిన్న మంత్రి జూపల్లి వెంట బాసరకు వచ్చారని, ఆయనకు బాసర అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదని బిజెపి జిల్లా నాయకులు చిన్నారెడ్డి, బిజెపి మండలాల అధ్యక్షులు సాయినాథ్ పటేల్, నవీన్, సిరం సుష్మా రెడ్డి, లక్ష్మారెడ్డి, బైంసా పట్టణ అధ్యక్షులు రావుల రాము ప్రశ్నించారు. గురువారం బైంసా లోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిలు బాసర అభివృద్ధికి చేసింది ఏమి లేదన్నారు. నిర్మల్ నియోజకవర్గం లో అడెల్లి ఆలయాన్ని అభివృద్ధి చేసి భారతదేశంలో ఉన్న ఏకైక సరస్వతీ మాత ఆలయాన్ని అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. గతం లో కేటాయించిన 50 కోట్ల రూపాయల నిధుల ను ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. పదేళ్లపాటు ప్రభుత్వంలో ఉ ండి చేయలేనివారు అధికారం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రి వెంట తిరిగి అధికార దర్పం ప్రదర్శించడానికి మళ్లీ ప్రయత్నిస్తే ముధోల్ నియోజకవర్గ ప్రజలు ఊరుకోరన్నారు. అభివృద్ధిపై పట్టింపులేని నాయకులకు నియోజకవర్గంలో తిరిగి అర్హత లేదన్నారు. ఆలయ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయకపోతే అడుగడుగునా అడ్డుకుంటామన్నారు. బాసర కు జరిగిన అన్యాయం పై అసెంబ్లీ లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అసెంబ్లీ లో పలుమార్లు వివరించడం జరిగిందన్నారు. దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో ఆలయానికి నిధులు ఇవ్వక పోతే బిక్షాటన చేసైనా మా ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటామని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ ప్రభుత్వానికి దసరా వరకు డెడ్ లైన్ విధించడం జరిగిందన్నారు.. ఇకనైనా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన తీరు మార్చు కోవాలన్నారు. బాసర ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పటేల్ నాయకత్వం లో పోరాట బాట పడుతామన్నారు.

## నూతన జిల్లా అధికారులను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



డీఈవో ను సన్మానిస్తున్న అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు

నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 11 అమృత్ తెలంగాణ నిర్మల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో జిల్లా కు నూతనంగా వచ్చిన ఏఎస్ డబ్ల్యూఓ దయానంద్, ను డీఈవో భోజన్న ను కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు ఆర్ష సుధాకర్, హెచ్ఆర్ ( ఈజీఎస్ ), అడిగ బోసు ఏపీఎం, పులి అశోక్, సేపూరి సిద్ధార్థ, కిరణ్,ఆకుల రమేష్, పుష్పూరి సతీష్, మాడస్తు భూమేష్, కంటే గంగాధర్, వెంకటేష్,కిరణ్, రాకేష్, విష్ణు,తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిజామాబాద్ వాసి

భీంగల్ .అమృత్ తెలంగాణ: హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఈ నెల సెప్టెంబర్ 9, 10 తేదీలలో నిర్వహించిన స్టేట్ లెవెల్ ఆల్ ఇండియన్ సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ వ్రేసలింగ్ పోటీల (wrestling) విభాగంలో నిజామాబాదు జిల్లా నుండి గడల అనిత ఉత్తమ ప్రతిభ కనబరిచి(national level) జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. గడల అనిత ను కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై చర్చ.....

### ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో DEO దర్శనం భోజన్న కు ఆత్మీయ సత్కారం.....



డీఈఓ ను సన్మానిస్తున్న ఆనందిత ఫౌండేషన్ చైర్మన్

నిర్మల్, సెప్టెంబర్ 11 అమృత్ తెలంగాణ ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) శ్రీ దర్శనం భోజన్న గారికి ఆత్మీయ సమావేశంలో ఘన సత్కారం జరిగింది. ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వాడేకర్ లక్ష్మణ్ గారు మెమెంటో అందజేసి సన్మానించారు. సమావేశంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం నైపుణ్యాభివృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), మోటివేషన్, నైతిక విలువలు, కెరీర్ గైడెన్స్‌పై చర్చించడం జరిగింది. ఉచిత సెషన్‌లు నిర్వహించాలని ప్రణాళిక చేయబడింది. DEO గారు ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనీల్, ఆకాష్, విద్యాశాఖ అధికారులు, పాల్గొన్నారు.

## కోటితో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు చేసిన బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్



భూమి పూజ చేస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : సిరికొండ మండల కేంద్రంలో రూ. 1 కోటి 20 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ఈ సందర్భంగా గ్రామస్తులు డీజెతో ఘనంగా ఎమ్మెల్యే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కెజిబివి పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 22 లక్షలు, ఉర్దూ స్కూల్ ప్రహరీ నిర్మాణానికి రూ. 15 లక్షలు, పోలం బాటలకు రూ. 30 లక్షలు, బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, సీసీ రోడ్లు 20 లక్షలు, గణేష్ మండపం 5 లక్షలు, మైనార్టీ కమిటీ హాల్ రూ. 3 లక్షలతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పలు సంఘాలు ఎమ్మెల్యే సన్మానించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కచ్చితంగా గ్రామానికి ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చుకుంటానని ఏ ఆపద వచ్చిన అనిల్ అన్న ఉ న్నాడనే ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గణపతి చందా ఇవ్వలేదని కుల బహిష్కరణ చేసిన పెద్ద మనుషులు

### ఎవరు మాట్లాడిన 25 వేల జరిమానా అని హుకుం జారీ



బాధిత కుటుంబాలు

జగిత్యాల అమృత్ తెలంగాణలో సెప్టెంబర్ 11 జగిత్యాల జిల్లా రూరల్ మండలం కల్లెడ గ్రామంలో జరిగిన ఓ సంఘటన ఒక్క ఊరినే కాదు, మొత్తం రాష్ట్రాన్నే కుదిపేస్తోంది. గణపతి నిమజ్జనం కోసం రూ.1,116 చందా ఇవ్వలేదని కారణం చూపుతూ గ్రామ కుల పెద్దలు నాలుగు కుటుంబాలను బహిష్కరించారు. ఇంతటితో ఆగకుండా, ఆ కుటుంబాలతో ఎవరైనా మాట్లాడినా, పలకరించినా లేదా ఏ విధంగానైనా సంప్రదించినా, సహాయం చేసినా రూ.25,000 జరిమానా విధిస్తామని,చెప్పిన వారికి 5,000 నజరానా ఇస్తామని బహిరంగంగా ప్రకటించారు. ఈ ప్రకటనను డప్పులు మోగిస్తూ గ్రామమంతా ప్రచారం చేయడం చూసి అందరూ షాక్ అయ్యారు. SC కాలనీ (మాదిగ)లో వివిధ రకాల గొడవల కారణం సాకు చూపుతూ 4 నాలుగు కుటుంబాలను కుల బహిష్కరణ చేయడం జరిగిందీ కుల సంఘం లోని కొంత మంది పెద్ద మనుషులు రాజకీయ అండ దండలతో ఈ నాలుగు కుటుంబాలను టార్గెట్ చేసి ఏక పక్షంగా నిర్ణయం తీసుకుని ఈ దారుణానికి పాల్పడ్డారు

పోలీసులను ఆశ్రయించిన బాధితులు :

వెలివేసిన కుటుంబాలతో ఎవరైనా మాట్లాడినట్లు తెలిస్తే వారికి రూ.25 వేల జరిమానా విధిస్తామని హుకుం జారీ చేసినట్లు బాధితులు తెలిపారు. ఆ కుటుంబాలతో కులానికి చెందిన ఎవరైనా మాట్లాడినట్లు సమాచారం అందించిన వారికి రూ. 5 వేల నజరానా కూడా ప్రకటించారు. దీంతో చేసేదేమి లేక బాధిత కుటుంబాలు జగిత్యాల రూరల్ పోలీసులను ఆశ్రయించారు.

ఈ ఘటనపై పోలీసుల వివరాల ప్రకారం

ఈ కుల బహిష్కరణ ఘటనపై జగిత్యాల రూరల్ సీఐ మీడియాకు వివరాలు తెలిపారు. రూరల్ మండలంలో కల్లెడ గ్రామంలో ఒకే కమ్యూనిటి మధ్య మనస్పర్థాలు వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అందులో చూస్తే కొన్ని కుటుంబాలను గ్రామం నుంచి వెలివేసినట్లు తెలిసిందని సీఐ అన్నారు. దీంతో వెంటనే స్పందించి ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్కు పిలిచినట్లు వివరించారు. కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో డబ్బులు అడిగితే నేరుగా నాకు ఫోన్ చేయండి:మంత్రి జూపల్లి

ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతిమనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

మంత్రితోపాటు పర్యటనలో పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్:కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గురువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన మంత్రి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.బోథ్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని పలు సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద స్మృతి వనాన్ని ప్రారంభించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ట్రై కార్ యూనిట్లను పంపిణీ చేశారు. తదనంతరం ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లబ్దిదారులను అధికారులు కానీ,ప్రజాప్రతినిధులు ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, అలా ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా నాకు ఫోన్ చేయాలని తన నంబర్ ప్రజలకు ఇచ్చారు మంత్రి జూపల్లి కృష్ణారావు.అంతకుముందు ఇంద్రవెల్లి స్థూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.భూమి కోసం విముక్తి కోసం దోపిడికి వ్యతిరేకంగా తిరగబడి అసువులు బాసిన అమరవీరుల స్మారకార్ధం ఇంద్రవెల్లిలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్నది ఇక్కడి గిరిజనుల చిరకాల స్వప్నమని, ఎట్టకేలకు ఆ కల నెరవేరిందని అన్నారు.సీఎంగా రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని స్మృతి వనంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, . అవసరమైన నిధులను కూడా వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. కోటి రూపాయలతో స్మృతి వనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ స్మృతి వనం వద్ద ఏటా ఆదివాసి అమరులకు స్వేచ్ఛా వాతావరణంలో నివాళులు అర్పించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని చెప్పారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చడానికి ప్రభుత్వ, సంక్షేమ పథకాలు మాత్రమే సరిపోవని, సామాజిక రుగ్మతలను రూపుమాపినప్పుడే.. నవ సమాజం నిర్మితమవుతుందని ఉద్బోధించారు.

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్,ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, డిసిసిబి చైర్మన్ అడ్డి రెడ్డి,జిల్లా గ్రంథాలయం చైర్మన్ మల్లెపూల నర్సయ్య, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క,మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి,కాంగ్రెస్ పార్టీ బోత్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఎస్పీ అఖిల్ మహాజాన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేయాలి

పొచ్చర ఎక్స్ రోడ్డు నుంచి బోథ్ వరకు సెంట్రల్ లైటింగ్ తో డబుల్ రోడ్డు మంజూరు చేయాలి

నియోజకవర్గంలో ఉన్న జలపాతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్లో నిర్వహించిన సంక్షేమ పథకాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి స్వాగతం పలికి నియోజకవర్గంలో గల కొన్ని సమస్యలు తెలుపుతూ పొచ్చర ఎక్స్ రోడ్డు నుంచి బోథ్ మండల కేంద్రం వరకు సెంట్రల్ లైటింగ్ తో డబుల్ లైన్ రోడ్డు మంజూరు చేయాలని అదేవిధంగా బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేయాలని మరియు బరంపూర్ నుంచి మోర?ండి వచ్చే రోడ్డు ఘాట్ కటింగ్ త్వరగా చేయించాలని అదేవిధంగా నియోజకవర్గంలో గల ప్రముఖ జలపాతాలు కుంటాల, పొచ్చర, గాయత్రి, కనకాయి ల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా బజార్ హత్నూర్ మండలంలోని దేగమ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## పెద్దపూర్ మాజీ జడ్పీటీసీ కుమారుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 11 కోరుట్ల రూరల్ పెద్దాపూర్ గ్రామంలో ఇటీవల మాజీ జెడ్పిటిసి కుమారుడు కటిపెల్లి రాధా శ్రీనివాస్ రెడ్డి కుమారుడు కెనాల్ లో ప్రమాదవశత్తు పడి మృతి చెందిన సంఘటనపై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాజీ జెడ్పిటిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన సంఘటన బాధాకరమని, శ్రీనివాస్ రెడ్డి కుటుంబం త్వరలో కోలుకోవాలని భగవంతుని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, డాక్టర్ అనుఫ్ రావు, నాయున సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# ఇబ్రహీంపట్నం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అండ

అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం,, జువ్వాడి నర్సింగరావు





చెక్కులు పంపిణీ చేస్తున్న జువ్వాడి నర్సింగరావు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 11 ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13మంది లబ్ధిదారులు 375000 మూడు లక్షల డెబ్బైఐదు వేయిల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రిసహాయనిధినిలుస్తుందన్నారు ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఇబ్రహీంపట్నం మండలానికి సంబంధించిన వివిధ హోదాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 3 లక్షల 75 వేల రూపాయల విలువ గల 13 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావు ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు లిగూడ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చేర్మెన్ బోరిగాం రాజు, , %ఎ% సెల్ అధ్యక్షులు దుదిగం గంగాధర్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్,మాజీ ఎంపీటీసీ పొనుకంటి వెంకట్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి,తిమ్మాపూర్ సింగల్ విండో చైర్మన్ శ్రవణ్ కాసిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ శంకర్ రెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మేడికొండ రమేష్, నల్ల రమేష్, సింగని మారుతీ, రామాంజనేయులు, పెంట లింబాద్రి,, కనక నగేష్ వెంకటద్రి , వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘాలలో ఆకస్మిక తనిఖీలు



రిజిస్టర్లు పరిశీలిస్తున్న వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 11 జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్, ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఈ–పోస్ ద్వారానే అమ్మకాలు జరపాలని, స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఫర్టీలైజర్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు అవసరానికి మించి యూరియా వాడడం వల్ల పంటలకు రోగాలు వచ్చి దిగుబడి తగ్గుతుందని భూమి దెబ్బతింటుందని సూచించారు యూరియా అవసరానికి మించి కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృష్టించవద్దని కోరారు.

# నకిలీ ఎలక్ట్రిక్ వైర్లు విక్రయించిన షాపు యజమాని అరెస్టు, రిమాండ్.

నకిలీ వి గార్డ్ ఎలక్ట్రిక్ వైర్లు, గోల్డ్ మెటల్ ఎలక్ట్రిక్ సాకెట్ బాక్సులు స్వాధీనం.

కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.

వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్




: సీఐ సునీల్ కుమార్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని శివాజీ చౌక్ నందు నకిలీ వి గార్డ్ ఎలక్ట్రిక్ వైర్లు మరియు గోల్డ్ మెటల్ ఎలక్ట్రిక్ సాకెట్లు విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు కంపెనీ ప్రతినిధులు నిందితుడు దేవాసి హర్షన్ తండ్రి పేరు వినరాం, వయస్సు:32, కృష్ణ ఎలక్ట్రికల్ షాప్ యజమాని, ఆదిలాబాద్, షాప్ నందు కొనుగోలు చేయగా వారికి నకిలీ సామాగ్రి ఇచ్చి మోసం చేయడం జరిగిన ఘటనలో కంపెనీ ప్రతినిధులు ఫిర్యాదు చేయగా, నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. చిత్రంలో స్వాధీనం చేసుకున్న వస్తువులతో ఎస్ఐ నాగనాథ్ .

# అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన : జువ్వాడి నరసింగరావు



గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవం(సిర్పూర్)



మొగిలిపేట లో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మొగిలిపేట లో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 11 , మల్లాపూర్ మండలం సిర్పూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని కాంగ్రెస్ కోరుట్ల నియోజక ఇన్ ఛార్జ్ జువ్వాడి నరసింగరావు ప్రారంభించారు.అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు దాంతో పాటు గ్రామంలో 17మంది లబ్ధి దారులకు 6.42 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు ఈ కార్య క్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, ఎఎంసి చైర్మన్ పుష్పలత మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మొగిలిపేట లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట చెందిన లబ్ధిదారులైన పలువురికి కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ నర్సింగ రావు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పుప్పాల గంగు 20వేలు,పుప్పాల రాజు20వేలు,మెండే అశోక్ 26వేలు, దరిపెల్లి చిన్న కాశన్న 60వేలు అందజేశారు ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి జలపతి రెడ్డి,గోల్కొండ రమేష్ ,మాసుల చిన్నయ్య, దండవేణి రాజేందర్ ,మాసుల బుచ్చిరెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, యువకులు





పార్టీ కండువా కప్పున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : బోథ్ పట్టణ కేంద్రంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన బోథ్ పట్టణ బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, యువకులు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు , బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని, ఆడే గజేందర్ నిత్యం ప్రజలతో ఉంటూ ప్రతి సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తున్న తీరు చూసి ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము అని తెలిపారు మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్ ఆధ్వర్యంలో చేరిన వారు బిఆర్ఎస్ నుండి అచ్చుతా రెడ్డి, మహమ్మద్ కౌసర్ ,షేక్ సాబిర్, మహమ్మద్ అక్తర్ ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అమీర్ మరియు బిజెపి నుండి ప్రశాంత్ గౌడ్, కైపెల్లి రవి, సుశాంత్, కిరణ్ ,శేఖర్ దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు

# మల్లాపూర్ మండలం లో కలెక్టర్ పర్యటన



గిరిజన బాలికల పాఠశాలలో



ఇందిరమ్మ ఇళ్లు పరిశీలిస్తున్న కలెక్టర్

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 11,మండలం కేంద్రమైన మల్లాపూర్ గిరిజన బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ గురువారం తనిఖీ చేశారు విద్యార్థుల విధ్యా ప్రమాణాల తో పాటు వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు అంతే కాకుండా మండలం లోని పలు గ్రామాలు మల్లాపూర్ , చిట్టాపూర్,ముత్యంపేట లోని సందర్శించిన ఆయన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఏదైనా సమస్యలుంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వారితోపాటు ఆర్డీఓ శ్రీనివాస్,హౌసింగ్ పీడీ ప్రసాద్,ఎంఆర్ఓ,ఎంపిడిఓ లు ఉన్నారు

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది..

నసురుల్లాబాద్ :అమృత్ తెలంగాణ: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, గౌరవ ప్రదమైనదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఇంటర్ బోర్డు కామారెడ్డి జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. గురువారం బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్ బోర్డు జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి సలాం మాట్లాడుతూ, కనిపించే దైవంగా ఎంతో మంది సామాన్యులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దిన ఘనత గ్రామీణ ఉపాధ్యాయులదేనన్నారు . నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల, లెక్చరర్ల ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. విలువలతో కూడిన విద్యనందించడంతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలతో మందుకు సాగాలని ఆయన ఉపాధ్యాయులకు, లెక్చరర్ లకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు ఎంతో ముఖ్యమని, వారిలో ఆ నమ్మకాన్ని కలిగించేలా ఉపాధ్యాయులు, లెక్చరర్లు విద్యా వ్యవస్థ ముందుకు సాగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం సార్ గారు పాల్గొనడం జరిగింది. షేక్ సలాం సార్ మాట్లాడుతూ లెక్చరర్స్ గా బోధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పిల్లలందరూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో యాద గౌడ్ సర్ సత్తన్న సార్ , రంజిత్ సార్, దేవి సింగ్ సర్ నారా గౌడ్ సార్ సౌమ్య మేడం సతీష్ సార్ సుభాష్ సర్ బాలకిషన్ సర్ రాకేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

రామడుగు :అమృత్ తెలంగాణ: అప్పులు ఎక్కువై తీర్చలేక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మోతె గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిప వివరాల ప్రకారం .. మండలంలోని మోతె గ్రామానికి చెందిన బత్తిని తిరుపతి 42 గత ఐదు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ.. తీవ్రంగా నష్టపోయి, అప్పులు చేసాడు. కాగా తిరుపతి గత ఆరు నెలల నుండి కరీంనగర్ లో కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అప్పులు ఎలా తీర్చాలని ఎప్పుడూ మదనపడుతూ.. తరచు బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో తిరుపతి తన స్వగ్రామమైన మోతెలోని తన ఇంటిలో గురువారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com